నేటి దినపత్రిక
18వ వసంతం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,21 జనవరి 2025
8 పేజీలు

## ఖోఖోలో ప్రపంచకప్ గెలుచుకున్న
# భారత జట్టుకు అభినందనలు

**- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పార్థసారథి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో జరిగిన ఖోఖో ప్రపంచకప్ పోటీల్లో భారత జట్లు విజేతలుగా నిలవడం పట్ల గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు పోటీల్లో తలపడగా ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్లు విజయం సాధించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా భారత జట్టుకు ఆయన అభినందనలు తెలియజేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించేలా ఇండియా టీంలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఐదేళ్లలో యువతకు
# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**- మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా**
**- 120 మంది వివిధ కొలువులకు ఎంపిక**




**ఏలూరు/ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20లక్షలఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలోని యువతి యువకులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆగిరిపల్లి సమీపంలోని గోపాలపురం ఎన్ ఆర్ ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలనచేసి రాష్ట్రమంత్రి పార్థసారథి ప్రారంభించారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులను కలిసి వారి సమస్యలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, చదివిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి అమర్ రాజా సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించి వారిలో సుమారు 120 మందికి ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి కొలుసు పార్థసారథితో కలిసిఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలలో స్కిల్‌హబ్‌లు ఏర్పాటుచేసి, యువతను అన్ని రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఇటీవల విదేశీ పర్యటనలో గూగుల్ సంస్థతో సంప్రతించి గూగుల్ సంస్థ తన యూనిట్‌ను రాష్ట్రంలో నెలకొల్పేలా

- తరువాయి 2లో..

## పిఎం పర్యటనలో రాష్ట్రానికి
# రూ.2లక్షల కోట్ల వరాల జల్లు

**- 3 గ్రామాల్లో ఒకే రోజు రూ.4 కోట్లు పనులకు శ్రీకారం**
**- రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**



**పోడూరు/పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రల్లా తీసుకు వెళ్ళుతున్నామని, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి డాక్టరు నిమ్మలరామానాయుడు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశాఖ పట్నం పర్యటన రోజునే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పున: నిర్మాణముకు విశేష కృషిచేస్తున్నారన్నారు. సోమవారం పోడూరు మండలం అప్పన చెరువు, పెనుమదం, మట్టపర్రు, గ్రామాల్లో రూ4కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమా లకు శ్రీకారం చుట్టారు. మూడు గ్రామాల కార్యక్రమాలకు మంత్రి రామానాయుడు స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలను పలకరించి, యోగ క్షేమాలను అడిగి తెలుసు కుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టారు. ఈసందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో విధ్వంసానికి గురై ఇరవై ఏళ్ళువెనక్కి వెళ్ళిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్ళీప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండతో పూర్వ వైభవం తీసుకువచ్చుటకు ముఖ్య మంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో లూలు,జాకీ,అమర్‌రాజా, కీయో, తదితర పరిశ్రమలు ఎన్నో ఈ రాష్ట్రాన్ని వదిలి పొరుగు రాష్ట్రాలకు పోయాయని,ప్రజా ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలు తీసుకు వచ్చుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలవరం, విశాఖ ఉక్కు, రైల్వే జోన్,మెట్రో రాష్ట్రంలో పట్టాలెక్కుతున్నాయని, రాష్ట్రంలో

- తరువాయి 2లో..

## గ్రామాలను దత్తత తీసుకోండి
# మార్పు చూపించండి..

**- ప్రజలకు సాయం చేస్తే గుండెల్లో పెట్టుకుంటారు**
**- జిల్లా,మండల అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** విద్య, వైద్యం, ఉపాధి ,పారిశుధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాలు కల్పన,అక్షరాస్యత పెంపుదలవంటి అంశాలతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి జిల్లా,మండల అధికారులు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు ఇచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గ్రామాల దత్తతపై జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలోజిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రతి జిల్లా, మండల అధికారులు జిల్లాలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆదర్శగ్రామాల దత్తత అధికారులు తమ పరిధిలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఆ గ్రామంలోని ప్రతి కుటుంబం జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎంచుకున్న గ్రామాన్ని

- తరువాయి 2లో..

# జిల్లాలో ప్లాస్టిక్ నిరోధానికి తొలి అడుగు

**- పిజిఆర్ఎస్ సమావేశంలో స్టీల్ బాటిల్స్, ప్లేట్స్,టీ కప్పులు వినియోగం**
**- అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పక అమలు చేయాలి**
**- 1 నుండి క్యారీ బ్యాగులు,టీ గ్లాసులు ఉపయోగంపై ముమ్మరంగా తనిఖీలు**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు నేను కలెక్టరేట్ నుండే ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో మొట్టమొదటిగా జిల్లాకలెక్టరేట్‌నందు "ప్లాస్టిక్ నిషేధితథీమ్"ను ప్రారంభించి, సమావేశానికి విచ్చేసిన అధికారులకు స్టీలు పాత్రల నందు మాత్రమే త్రాగునీటిని,స్నాక్స్,తేనీటినిఅందించేలాచర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్లాస్టిక్‌ని నిరోధించడం అనేది మాటలలో కాకుండా నూరుశాతం అమలకు కృషి చేయాలని సంకల్పం చడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లాలో మోడల్ జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్క అధికారి కంకణబద్ధులై కృషి చేయాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకుంటున్న స్వర్ణాంధ్ర సాధనలో మనమందరం భాగస్వామ్యులమై పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి జిల్లా అధికారి జిల్లాలోని సంబంధిత డివిజన్, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్‌కు బదులుగాఆరోగ్యవంతమైన ప్రత్యామ్నాయలను వినియోగించేందుకు ఆదేశించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ సభలు, సమావేశాలు నిర్వహించిన ప్లాస్టిక్ నిరోధించడంపై తప్పక తొలి మాటలుగా

- తరువాయి 2లో..

# తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలో పశు వైద్య శిబిరం





**టి.నరసాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమలదేవి పేట పంచాయతీ పరిధిలోని హండ్రెడ్ రామన్న పాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈనెల 25 నుంచి 31 వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం లో భాగంగా సోమవారం క్యాంప్ నిర్వహించడం జరిగింది. పశు వైద్య చికిత్సలు చేయడం, గొర్రెలు మేకలు, లేగ దూడల నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం, గేదలలో, ఆవులలో గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేసి చూడి కట్టించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం అని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. పశువులలో వచ్చే వ్యాధులకు పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం, పశువులకు వ్యాధి రాకుండా నిరోధక టీకాలు వేయడం, రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు తెలియచేసి వారికి అవగాహన సదస్సులు నిర్వహించడం ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశం. సుమారు 45 పశువులకు వివిధ వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. 80 గొర్రెలకు, 15 లేగ దూడల నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది.రామన్న పాలెం రైతులు యెల్లిన ప్రసాద్, యెల్లిన నాగవాసు, కుర్రు రాజేష్, చల్లగాలి రవి కుమార్, మాదాల సూర్య ప్రకాష్, కన్నెబోయిన గంగరాజు మొదలగు వారు శిబిరంలో ఉచితంగా మందులు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రంపాలెం పశు వైద్య అధికారిణి డా. ప్రశాంతి, మధ్యాహ్నపు వారి గూడెం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ఎం గణేశ్, సచివాలయంలో పనిచేస్తున్న పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ లక్ష్మణరావు, అనోజిని, అశోక్ హాజరయ్యారు.

## కూర్చొని తాగండి - ఓపిక ఉంటే వెళ్ళండి

– నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ ఏర్పాటు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మద్యం షాప్ వద్ద మందు బాబులకు సిట్టింగ్.. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు.. పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాల వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేసుకోవాలంటే సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి. ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం దుకాణం వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేసి జోరుగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. మందు బాబులు తాగి సిట్టింగుల వద్ద పడుకొని మెలుకువ వచ్చిన తరువాత ఇంటికి వెళుతున్నారని పలువురు మద్యం ప్రియులు, మందుబాబులకుటుంబ సభ్యులు వాపోతున్నారు. మండలంలోని ఏ మద్యం షాప్ కి సిట్టింగ్ కి అనుమతులు ఇవ్వలేదని సంబంధిత శాఖ అధికారులు చెపుతున్నారు కానీ దాడులు మాత్రం చేయడం లేదు. మండలంలోని దొర మామిడి మద్యం షాపు వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేసి మందుబాబులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సిట్టింగ్‌కి అనుమతులు ఇచ్చారా అని వివరణ కోరగా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండదా మండలంలోని కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారే తప్ప గ్రామస్థాయిలో యదేచ్ఛగా బెల్ట్ షాపులకు తెర లేపారని ప్రజల నుండి విమర్శలు ఆరోపణలు వస్తున్నాయి.అలాగే దాబాలుచిన్న బెల్ట్ షాపులుగా మారిపోయాయి. మందుబాబులు మద్యం తెచ్చుకొని తాగినంత తాగి తిన్నంత తింటున్నారు. దాబాలకు వెళ్లి తిందామని వెళ్లే ఆహార ప్రియులకు మందుబాబులు వెల్కమ్ చెప్పడంతో వెను తిరుగుతున్నారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మద్యం దుకాణాలు దాబాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## తడికలపూడి వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి




**కామవరుపుకోట,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం వైపు నుండి ఏలూరు వైపుకు ఎపి 37 డిఎ 8673 స్పెండర్ పై వెళుతుండగా తడికలపూడి సెంటర్ వద్ద రోడ్ ప్రమాదం జరిగింది. అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మద్యలో మృతి చెయిందినట్లు తడికలపూడి ఎసై చిన్నారావు తెలిపారు. ఈ వ్యక్తి వయస్సు సుమారు 32 సంవత్సరాలు,ఊరు పేరు, వివరాలు తెలిసినవారు వెంటనే ఈ క్రింది నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఎస్సై తడికలపూడి పి.ఎస్. ఫోన్ నెం– 9440796678

## రిపబ్లిక్ డే రోజు అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

– ఆర్‌డిఓ కు న్యాయవాదులు శ్రీధర్, శ్రీమంత్ వినతి



**నర్సాపురం,మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం రోజు గతమూడేళ్లుగా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం లేకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నారని జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది సోడ దాసి శ్రీధర్,మరో న్యాయవాది మేడిది శ్రీమంత్ ఆర్డీవో దాసిరాజుకు ఫిర్యాదు చేశారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్గా వ్యవహరించి రాజ్యాంగ రచనలో కీలక పాత్ర వహించిన అంబేద్కర్ చిత్రపటం లేకుండా గాంధీజీ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించటం అంబేద్కర్ను అవమానపరచటమేనని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గత మూడేళ్లుగా జరిగిన వివరాలను పొందుపరిచి ఈ ఏడాది జనవరి 26న అంబేద్కర్ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని కోరారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గతంలో పనిచేసిన ఇద్దరు సబ్ కలెక్టర్లు, ఆర్డీవో కేవలం గాంధీజీ చిత్రపటంతో గణతంత్ర వేడుకలు నిర్వహించారని వారు వివరించారు. ఇదే విషయమై గత ఏడాది జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు కూడా చేశామని వారు తెలిపారు. డివిజన్లోని అనేక ప్రభుత్వ కార్యాలయంలో ఇలాగే జరుగుతుందని ఈ ఏడాది అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి గణతంత్ర దినోత్సవం జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విధంగా ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, అదే స్థాయి టెక్నాలజీతో తమ యూనిట్లను మన రాష్ట్రంలో నెలకొల్పి మన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు,అమర్ రాజా కంపెనీల ప్రతినిధులు,కళాశాల సిబ్బంది,రాజేంద్ర, సాంబశివరావు, రోశయ్య, తెలుగుదేశం నాయకులు, ఎన్. వేణు,రఘు, అది,గణేష్,మాధవరావు, మహేంద్ర వర్మ,అధ్యాపకులు విద్యార్థులు, తెలుగుదేశం నాయకులు తదితరులు ఇతర పాల్గొన్నారు.

## పిఎం పర్యటనలో రాష్ట్రానికి రూ.2లక్షల కోట్ల వరాల జల్లు

మొదటిపేజి తరువాయి

పెండింగ్లో ఉన్న పనులు అన్నిటికీ దశలు వారీగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడివోబి.మంగా కుమారి, డిఇలు కలవకోలను దుర్గారామ స్వామి,పి.శ్రీనివాస రావు, రామా యణం త్రిమూర్తులు,సి.హెచ్.రామ కృష్ణ, వ్యవసాయ శాఖ ఏడిఎ ఏ.పార్వతి,ఈవోపిఆర్టి కె.యం.వైభవతి, యంపిపి సబ్బితి సుమంగళి, గ్రామ సర్పంచులు బీరా జాన ప్రకాశ కుమారి,తానేటి బాబురావు,దొమ్మేటి శ్రీనివాసరావు, యంపిటీసి సభ్యులు విప్పర్తి శారద, మానేపల్లి శ్రీధరు,పాల్గొన్నారు.

## గ్రామాలను దత్తత తీసుకోండి మార్పు చూపించండి..

మొదటిపేజి తరువాయి

మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల నిర్మాణం, ఇద్దరు మౌలిక సదుపాయాలకు అవసరమైన సహకారాన్ని తాము అందిస్తామన్నారు. ఇందుకు ముందుగా దత్తతకు ఎంపికకు తీసుకున్న గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు వాస్తవ సమాచారాన్ని సేకరించడంతోపాటు, ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. దత్తత తీసుకున్న గ్రామ అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి సహకరించాలన్నారు. విద్య వైద్యం పారిశుద్ధ్యం స్థిరమైన జీవనోపాధి కమ్యూనిటీ మౌలిక సదుపాయాల లభ్యత మొదలైన సమస్యల పరిష్కారం, అక్షరాస్యత పెంపుదల మహిళా సాధికారతకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆ గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతీ పేద కుటుంబాన్ని పేదరికం నుండి బయటకు తీసుకువచ్చేలా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం,రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్లాస్టిక్ నిరోధానికి తొలి అడుగు

మొదటిపేజి తరువాయి

ప్రసంగాన్ని ప్రారంభించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఈ సందర్భంగా కోరారు. తొలి విడతగా భీమవరంలో ఫిబ్రవరి ఒకటి నుండి బిలో 125 మైక్రాన్ డిస్పోజబుల్ ప్లాస్టిక్ ఐటమ్ లను బ్యాన్ చేయడం జరుగుతుందని, పది రోజులు ముందుగా షాపులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈలోపుగా ఆయా షాపులలో ఉన్న డిస్పోజల్ ఐటమ్స్ ను క్లియర్ చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 1నుండి ముమ్మరు తనిఖీలు ఉంటాయని, తనిఖీలలో పట్టుబడితే నిబంధనల మేరకు చర్యలు కచ్చితంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పిడిఎమ్ ఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఓ అరుణ శ్రీ, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్య పరిష్కరించేందుకే రీ సర్వే

**– నవాబుపాలెం సభలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూముల స్థల వివాదాల పరిష్కారానికి గత ప్రభుత్వం చేసిన అర కోర సర్వే వివాదాల పరిష్కారానికి ఈ రీ సర్వేపరిష్కారం చూపుతోందని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే, బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో జిల్లాలోనే ప్రప్రదమంగా తలపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రీ సర్వే వల్ల ఏళ్ల తరబడి రైతుల ఎదుర్కొంటున్న భూ సమస్యలు, భూతగాదాలు శాశ్వత పరిష్కారం చూపేం దుకు కృషి చేస్తున్నామన్నారు. నవాబుపాలెంలో ఉన్న 690 ఎకరాల భూ సర్వేను నాలుగు నెలల పాటు సర్వే బృందాలు సర్వే చేపడుతుందని వివరించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సారత్యంలో రాష్ట్రానికి పుష్కలంగా నిధులు సమకూరుస్తున్నారని ఆ నిధులు ఏమాత్రం నిరుపయోగం కాకుండా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్‌లో నిష్పక్షపాతంగా ప్రజా శ్రేయస్సు కోసం ఖర్చు పెడుతు న్నారన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి నిష్పక్షపాతంగా పనిచేస్తుందని రాబోయే నాలుగేళ్లలో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఆర్డిఓ కతీఫ్ కౌసర్ భానో మాట్లాడుతూ గ్రామంలో రైతులంతా ఈ రీ సర్వే కార్యక్రమానికి సహకరించాలని నాలుగు నెలలపాటు రెవెన్యూ ఉద్యోగులు అంతా గ్రామంలో ముందస్తుగా రైతులకు నోటీసులు ఇచ్చి సర్వే చేపడతారని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకుని ఇబ్బంది పడ్డ బాలుడికి టిడిపి సీనియర్ నాయకులు మద్దుకూరి ధనరాజు ఆధ్వర్యంలో గ్రామంలో దాతలు రూ. 40వేలు అందించగా, వాటితో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంతంగా మరో 10 వేలు జత చేసి 50వేలు ఆర్థిక సాయం అందించారు. వాటితో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుకూరి గంగ భవాని, ఎంపీటీసీ బండి వెంకటలక్ష్మి, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, పాలురి వెంకటేశ్వరరావు,మద్దాల మణికుమార్, దళిత నాయకులు చాపల రమేష్,బిజెపి నాయకులు నరిసి సోమేశ్వరరావు, తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, సర్పంచులు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, శనగన రాంబాబు, బేదపూడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం గ్రామం నుండి జగన్నాధపురం గ్రామం వరకు ఎన్ఆర్ఈజీఎస్ 61 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి. గతంలో పల్లెపోరు కార్యక్రమం,ఎన్నికల క్యాంపెనింగ్‌లో జగన్నాధపురం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నవబ్ పాలెం గ్రామం నుండి జగన్నాధపురం గ్రామం వెల్లు రహదారిని అక్కడ జరుగుతున్న పనుల నాణ్యతను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని గ్రామీణ రహదారుల నిర్మాణానికి కూటమీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ప్రతి పల్లెలో రోడ్లు నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట ఈతకోట తాతాజీ,అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వరరావు, నర్సి సోమేశ్, మద్దాల మణికుమార్, నల్లగంచు రాంబాబు, చాపల రమేష్, గట్టిం నాని, అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ , ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## ప్రతిభ అవార్డులు అందుకున్న జాగృతి ఉపాధ్యాయులు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** సావిత్ర భాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డులు అందుకున్న జాగృతి ఉపాధ్యాయులు విద్యారంగంలో ఎనలేని ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు జాగృతి పాఠశాల ఉపాధ్యాయులకు సావిత్రి బాయ్ పూలే నేషనల్ ప్రతిభ అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణరావు ఉపాధ్యాయులైన ఎస్ బంగారు లక్ష్మి ఎన్ మరియమ్మలకు ప్రతిభ అవార్డులను అందజేశారు. ఈ ప్రతిభ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను జాగృతి పాఠశాల ప్రిన్సిపల్ పానేం జయ కిషోర్ బాబు ఉపాధ్యాయుల బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మెలుకువలు విద్యను అందజేస్తున్న మహిళ ఉపాధ్యాయులు సావిత్రి భాయ్ పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థుల సర్వతాముఖి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేను పరిశీలించిన ఆర్డీవో రాజు



**ఆచంట, నరసాపురం, మేజర్ న్యూస్ :** డివిజన్లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో దాసి రాజు సోమవారం పరిశీలించారు. ఆచంట కోడేరులో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న రి సర్వే ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిరోధానికి అందరు సహకరించాలి



**ఇరగవరం మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వాడకం నిరోధానికి అందరు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ కోరారు. జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకంలో అందరూ ఎక్కువ ఆసక్తి చూపడంవల్ల క్రమేపి నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. ఈ పరిస్థితి రావడానికి సరియైన అవగాహన లేకపోవడం, నివారణ చర్యలు తీసుకోకపోవడమే ప్రధాన కారణమన్నారు. మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలిని ఆదేశించారు. ప్రజలందరూ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, స్థానంలో స్టీల్ లేక రాగి పాత్రలు ఉపయోగించుకోవాలని కోరారు. వీటిని ఉపయోగించిన వెంటనే మంచినీటితో శుభ్రపర్చుకుని మళ్ళీ ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధ ఉద్యమం జిల్లానుండి ప్రారంభమై గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలుకు అందరూ సహకరించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్యామలాదేవి



**భీమవరం/నర్సాపురం,మేజర్ న్యూస్ :** మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ ఉప్పలపాటి కృష్ణం రాజు జయంతి సందర్భంగా భీమ వరం డిఎన్ఆర్ కళాశాలలో కృష్ణం రాజుసతీమణి శ్యామలాదేవి ఆధ్వర్యంలో యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ శిబిరాన్ని శ్యామలాదేవి ప్రారంభించారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి వందల సంఖ్యలో షుగర్ పేషెంట్లు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు తీసుకున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సోదరుడు బండారు పటేల్ రాజా నాయుడు ఆయన కుమారుడు చేతన శ్రీ వంశీ తదితరులకు పాల్గొన్నారు. తొలుత కృష్ణంరాజు జయంతి సందర్భంగాముందుగా శ్యామలాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి

**– స్మార్ట్ ఆంధ్ర హెక్టాన్ 2024లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**



**తణుకు,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక పరిజ్ఞానంలో విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా స్మార్ట్ ఆంధ్ర హెక్టాన్ 2024 పేరుతో నిర్వహించిన వివిధ పోటీలలో జూనియర్ విభాగంలో వివిధ పాఠశాలలకు చెందిన 44 టీములతో కూడిన విద్యార్థులు పోటీ పడగా శ్రీ చైతన్య విద్యార్థులు పోటీ చేసిన పదివిభాగాల్లో 9 విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. అశోక్ కుమార్ రెబ్బ, డాక్టర్ నాగభూషణ్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో తణుకు ప్రభుత్వ ఎస్‌సిఐ ఎం కళాశాల నందు జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో పోటీల నిర్వహించారు. జూనియర్ విభాగంలో హై స్కూల్ కు చెందిన విద్యార్థులు, సీనియర్ విభాగంలో కళాశాలకు చెందిన విద్యార్థులు పోటీ పడగా మంచి ప్రతిభను కనపరిచిన విద్యార్థినీ విద్యార్థుల విభాగాలకు నగదు బహుమతులు అందజేశారు. తణుకు శ్రీ చైతన్యకు చెందిన 9వ తరగతికి చెందిన వంశీ,గోపిల బృందానికి తొలి బహుమతిగా 20వేల రూపాయలు నిర్వాహకుల నుండి అందుకున్నారు. దివ్యమణి టీం, అభి టీం జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో పది వేల రూపాయల చొప్పున బహుమతి అందుకున్నారు. మరో ఐదు గ్రూపులు ప్రోత్సాహక బహుమతులుగా నగదు బహుమతులు అందుకున్నారు. బహుమతులు అందుకున్న ప్రతి ఒక్కరిని ఏజీఎం ప్రార్థసారథి, రీజనల్ కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విజేతలకు నగద బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సురేఖ,పాఠశాల డీన్ శ్రీనివాసరావు, ఏవో రాము,సైన్స్ ఉపాధ్యాయులు రాజు,రమ్య, తరుణ్ పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సమావేశాలకు తక్కువ మంది హాజరు కావడం తగదు






**– ఒక్కో ఎంపిటిసి పరిధిలో అభివృద్ధి పనులకు రూ.5 లక్షలు**

**భీమడోలు,మేజర్ న్యూస్:** మండల అభివృద్ధి పై మూడు నెలలకు ఒక సారి జరిగే మండల పరిషత్‌లో సర్వ సభ్య సమావేశానికి బాధ్యులు , సభ్యులు తక్కువ సంఖ్యలో హాజరు కావడం సరికాదని, వచ్చే సమావేశం నాటికి లోపాన్ని సరిదిద్దుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు కె. రామయ్య కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అభివృద్ధి అధికారి పద్మావతి దేవి ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి భవానీ రంగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ మండల పరిషత్ వద్ద అభివృద్ధి కార్యక్రమాల కోసం ‘రూ.1.50 కోట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క మండల ప్రాదేశిక నియోజకవర్గంలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం,మురుగునీటి పారుదల వ్యవస్థ,అనుసంధాన రోడ్ల కొరకు రూ.5 లక్షల రూపాయల వరకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. భీమడోలు కేంద్రంగా ఆక్వా రైతులకు సేవలందించేందుకు సమీకృత పరిశోధన శాల ఉన్నప్పటికీ దాని సేవలు సభలలో చెప్పుకోవటానికి మాత్రమే పరిమితమ వుతున్నాయన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ఎఇ.సుబ్రమణ్యం మాట్లాడుతూ, గోదావరి. గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ధవళేశ్వరం నుంచి గోదావరి జలాలు తాగునీటిగా అందించే కార్యక్రమం చురుకుగా కొనసాగుతుందన్నారు.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని 10 ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు రూ.8.50 లక్షల కేటాయింపు జరిగిందని పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇదేవిధంగా గుండుగొలను ప్రాజెక్టు నుంచే మండల శివారు ప్రాంతమైన మల్లవరం వరకు తాగునీటిని నిరాఘాటంగా సరఫరా చేసేందుకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టనున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు రావడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన గృహ నిర్మాణ సంస్థ సహాయ ఇంజనీర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఈ తరహా గృహాలు 1500 వరకు ఉన్నట్టు తమ శాఖ చేసిన సర్వే గుర్తించామన్నారు. అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య పరిధిలో అక్టోబర్ ఏప్రిల్ నెల మధ్య సాంప్రదాయ రీతిలో చేపల వేటకు లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. తహసిల్దార్ బి.రమాదేవి మాట్లాడుతూ మండలంలో భూముల రీసర్వే కార్యక్రమంకొనసా గుతుందన్నారు. ప్రస్తుతం పైలెట్ గ్రామంగా ఎంపికైన సూరప్పగూడెంలో ప్రస్తుతం సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి శాఖ అధికారి భవాని,పలువురు సర్పంచులు,ప్రజా ప్రతినిధులతో పాటుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన బిజెపి నేత కబర్ధి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** కేంద్ర హెూం శాఖ,సహకార శాఖల మంత్రి,బిజెపి జాతీయ మాజీ అధ్యక్షులు అమిత్ షా ని బిజెపి కృష్ణా జిల్లా ఇంచార్జ్ ,పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కలుసుకున్నారు. అమిత్ షా ఆదివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కొండ పావులూరు గ్రామంలో ఉన్న జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (యన్.ఐ డి ఎం)దక్షిణ ప్రాంగణం ప్రారంభోత్సవం, బహిరంగ సభల్లో పాల్గొన్నారు. తిరిగి వెళ్లడం కోసం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి టిడిపి,జనసేన ఎన్ డి ఏ కూటమి నేతలతో కబర్ధి అమిత్ షాను స్వయంగా కలుసుకొని వీడ్కోలు చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు, దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కు కబర్ధి ధన్యవాదములు తెలియజేశారు.

# భారత ఖోఖో జట్టుకు ఎంపీ పుట్టా మహేష్ శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఢిల్లీ వేదికగా జరిగిన ఖోఖో ప్రపంచకప్ పోటీల్లో విజేతగా నిలిచిన భారత జట్టుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో ఆదివారం హెూరాహెూరీగా జరిగిన మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ పోటీల్లో భారత మహిళలు, పురుషుల జట్లు నేపాల్ జట్లును చిత్తు చేసి విశ్వవిజేతలుగా నిలవడం పట్ల ఎంపీ మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన భారత జట్ల క్రీడాకారులకు ఎంపీ మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని విజయాలు భారత క్రీడాకారులు సాధించాలని ఎంపీ మహేష్ కుమార్ ఆకాంక్షించారు.

# ఏ ఎస్ ఆర్ స్టేడియంలో ఘనంగా అల్వార్ దాస్ వర్ధంతి వేడుకలు



ఏలూరు స్థానిక అల్లూరి సీతా రామరాజు స్టేడియంలో నేడు వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ఆల్వార్ దాసు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతా రామరాజు స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంలో ఆ మహ నీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగ విగ్నేశ్వర రావు,సెక్రటరీ విశ్వనాథ్ మాధవరావు, ట్రెజరర్ కొమ్మా నాగరాజు,మహిళా ప్రెసిడెంట్ మేరీ మాణిక్యం,సెక్రటరీ రామ సత్యవతి,గౌరవ అధ్యక్షులు జగదీషనుగారు,చీఫ్ అడ్వైజర్ సత్తార్, ఉపాధ్యక్షులు జంపా సూర్యనారాయణ రావు,జాయింట్ సెక్రెటరీ,సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ,జాలి వాకర్ సాంబశివరావు,లాల్ సాహెబ్,జల్లా వీరభద్ర రావు,పెద్ద పాటి జగదీశ్వర రావు,ఎస్.టి.ఓ.శ్రీనివాసరావు, రామలింగేశ్వర రావు,నందివాడ మురళి, అధిక సంఖ్యలో మహిళా వాకర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి అధ్యక్షులు విగ్నేష్ కృతజ్ఞతలు తెలిపారు.


# వాహనం లేక అగ్నిమాపక సేవలు నిలిపివేత

**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు అగ్నిమాపక కేంద్రం సేవలు నిలిచిపోయాయి. దీనికి కారణం అగ్నిమాపక కేంద్రానికి కేటాయించిన వాహనం జీవిత గడువు ముగియటంతో దానిని పక్కన పెట్టి వేసామని, వేరొక వాహనం వచ్చేంతవరకు సేవలు అందుబాటులో ఉండమని అగ్నిమాపక కేంద్రం అధికారులు తెలిపారు. భీమడోలుకు రెండు వైపులా జాతీయ రహదారులు, మరొక రెండు వైపులా రాష్ట్రీయ రహదారులు ఉన్నాయి. వీటికి అదనంగా గోదావరి జిల్లా కృష్ణానది తో అనుసంధానం చేసేందుకు ఏర్పాటు చేసిన పోలవరం కాలువతో పాటు, కాకినాడ– చెన్నై జల రవాణాకు ప్రత్యేకించిన ఏలూరు కాలువ భీమడోలు గ్రామం మీదుగా వెళుతుంది. ఇదే ప్రాంతంలో పలు భారీ పరిశ్రమలు ఇక్కడే కొనసాగుతున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని భీమడోలు అగ్నిమాపక కేంద్రాన్ని కీలకంగా గుర్తించిన అధికారులు భీమడోలుకు పలు ప్రత్యేక సౌకర్యాలు అదనపు వాహనాలు, ఇతర సద్దుబాటులు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవల అగ్నిమాపక కేంద్రం తనిఖీకి వచ్చిన రాష్ట్రస్థాయి అధికారి ఒకరు దీనిని ఖరారు చేశారు. దీనితో భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి మహర్దశ పడుతుందని పలువురు భావించారు. గతంలో అగ్నిప్రమాదం జరిగితే తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, లేదా వేరొక దూర ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలు రావాల్సి వచ్చేది. భీమడోలు కేంద్రం ఏర్పాటుతో ఆ సమస్యలన్నీ తీరిపోయాయి. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి అగ్నిమాపక కేంద్రం సేవలను నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఏదైనా అగ్నిమాపక కేంద్రానికి చెందిన శకటం 15 సంవత్సరాల కాల వ్యవధి దాటిన తర్వాత చెత్త కింద పరిగణలోనికి తీసుకోవాల్సి వస్తుంది.




భీమడోలులో అందుబాటులో ఉన్న అగ్నిమాపక కేంద్రం శకటం కాల వ్యవధి తీరటంతో అధికారులు దాన్ని మూలకు. నెట్టేశారు. సేపలు బంద్ అయ్యాయి. అగ్నిమాపక కేంద్రంలో ప్రస్తుతం నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి నూతన వాహనం కేటాయింపు జరిగేంతవరకు తాత్కాలిక ప్రాతిపదికన మరొక పని చేసే వాహనాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులను వారు కోరుతున్నారు.

# నేడు మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లలో నేడు రిపేర్లు మెయింటినెన్స్ చేయుట కొరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ కె.ఎం.అంబేద్కర్ ప్రకటనలో తెలిపారు. ద్వారకాతిరుమల, కొమ్ముగూడెం, లక్ష్మీపురం, దొరసానిపాడు, గుండుగొలనుకుంట కాలనీ, రాళ్ల కుంట, సత్తెనగూడెం, గ్రామాలకు సరఫరా నిలిపివేయ బడినని వినియోగదారులు సహకరించవలెను ఆయన కోరారు.

# మేలు జాతి పువ్వుల సాగుకు రైతులను ప్రోత్సహించాలి

**– ఉద్యానవన శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెరవలి మండలం కాపవరం గ్రామంలో సాగు చేస్తున్న ఆర్కిడ్ (డెకొరేటివ్ పూల సాగు) వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం సందర్శించి, సాగుదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి నుండి సాగు చేస్తున్నారు. మొక్కలు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎకరం విస్తీర్ణంలో ఎన్ని మొక్కలు పడతాయి, ఎంత ఖర్చవుతుంది, ఎంతమంది పనిచేస్తున్నారు,ఒక స్టెమ్ ఖరీదు ఎంత పడుతుంది,తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్కిడ్ వ్యవసాయ క్షేత్రం మేనేజర్ కెటికీన శ్రీనివాస మంగరాజు ఆర్కిడ్ సాగుపై వివరిస్తూ 2016 సంవత్సరంలో థాయిలాండ్ నుండి మొక్కలను కొనుగోలు చేయడం జరిగిందని, 45 రోజులు వీటిని క్వారెంటెన్‌లో ఉంచి కేంద్ర పరిశోధన సంస్థ తనిఖీ చేసి ఎన్ఓసి జారీ అనంతరం వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాట్లు చేసిన ప్రత్యేక షెడ్లులో పందేళ్లపై ప్లాస్టిక్ కుండీలలో కొబ్బర పీచు మధ్య (ఏ విధమైన మట్టిని వినియోగించరు) నాటి, వీటికి సంబంధించిన ద్రావణాలను పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. వీటి సాగుకు పందిళ్ళ దిగు భాగాన నీటి మడుగులను, పందేళ్ళ పై భాగంలో స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసి ఎల్లప్పుడు చల్లని వాతావరణాన్ని కల్పించాల్సి ఉంటుందన్నారు. ఒక ఎకరాకు సుమారు 45 వేల మొక్కలను నాటుకోవచ్చుని, నాటుకోవడానికి మొదటి సంవత్సరం మొక్కల కొనుగోలు,పందిళ్లు ఏర్పాటు,తదితర ఏర్పాట్లకు సుమారు 60 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. నాటిన సుమారు 8 నెలల కాలం నుండి ఆర్కిడ్ ఫ్లవర్స్ కోతకు వస్తాయని ఒక్కొక్క స్టెమ్ సుమారు ధర రూ.20 నుండి రూ.25 మధ్య ఉంటుందని, నెలకు ఒక ఎకరాకు రూ.5 లక్షలకు పైబడి ఆదాయం వస్తుందన్నారు. సంవత్సర కాలానికి సుమారు రూ.60 లక్షల ఆదాయాన్ని గడించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.దేవానంద్ కుమార్,జిల్లా సూక్ష్మ బిందు సేద్యం అధికారి పి.వీరభద్రరావు, తణుకు తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, మున్సిపల్ కమిషనర్ టి.రవికుమార్, హార్టికల్చర్ అధికారి కె.ప్రియదర్శిని యాదవ్,ఆర్కిడ్ మేనేజర్ కెటికిన శ్రీనివాస మంగరాజు, డొక్కా తాతాజీ, తదితరులు ఉన్నారు.


# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** సోమవారం పిజిఆర్ ఎస్ సమావేశ మందిరం నందు కలెక్టర్ మరియు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సి.నాగరాణి సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువగా సభ్యత్వ రుసుమును సేకరించిన తణుకు తహసిల్దార్,తాడేపల్లిగూడెం మున్సిపల్ కమీషనర్ లను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా సేకరించిన నిధులను సమాజ సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వరదలు, అగ్ని ప్రమాద బాధితుల సహాయానికి,రక్తదాన కేంద్రాల అభివృద్ధికి మరియు ఇతర మానవతా కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు ఎక్కువ మొత్తంలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని ప్రోత్సహించి, నిధులను సమీకరించాలని సూచించారు. పశ్చిమగోదావరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అత్యధిక సభ్యత్వ నమోదు ద్వారా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన అధికారులను రానున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేక మెమొంట్‌తో అభినందించనున్నట్లు తెలిపారు.

# నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1లక్ష విరాళం



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి సోమవారం ఉదయం ఊనగట్ల గ్రామానికి చెందిన ప్రగళ్లపాటి శివరామకృష్ణ కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి శివరామ కృష్ణారావు దంపతులు పేరున రూ1లక్ష 11వేలు విరాళాని అందించారు.దాతలకు ఆలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, బాండు పత్రాలను, స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల వేగవంతానికి కృషి



**భీమడోలు,మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద భీమడోలు మండలంలో గుర్తించిన పనులు మరింత వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యసాధనకు కృషి చేస్తున్నట్లు, పథకం ఎపిఓ. పద్మ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సుమారు 4 లక్షల 81 వేల. పని దినాల కల్పన లక్ష్యం కాగా ఇంతవరకు మూడు లక్షలు 86 వేల పని దినాలు మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. లక్ష్యసాధనలో భాగంగా రానున్న కాలంలో ప్రాధాన్యత క్రమంలో గుర్తించిన ఎక్కువ పని దినాలు కల్పించే పంట బోదెలు, ఫీడర్ చానల్స్ పూడికతీత పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీ కనీసం రూ.300 రావాల్సి ఉండగా,పూర్తయిన పనుల ఆధారంగా రూ.256 రూపాయల వరకు కూలి గిట్టుబాటు జరిగిందన్నారు. మండలంలో 15,360 జాబ్ కార్డులు చెలామణిలో ఉండగా, 12,661 మంది పనులలో పాల్గొన్నారని, వీరిలో 401 మంది వంద పని దినాలు పూర్తి చేసుకున్నారన్నారు. పథకం నూతన సవరణ మేరకు గతంలో 50 కుటుంబాలకు ఒక మేట్ ఉండే వారిని, ప్రస్తుతం ఆ సంఖ్యను 50 మంది కూలీలకు ఫలితం చేశామన్నారు. మేట్ తన వంద దినాలు పూర్తి చేసుకునేంతవరకు ఒక్కొక్క కూలి పై మూడు రూపాయల వరకు కమిషన్ చెల్లిస్తామన్నారు. మేట్ తన వంద దినాల చేసుకుంటే ఒక్కొక కూలి పై రూ.1.50 వరకు కమిషన్ చెల్లింపు జరుగుతుందన్నారు. భూగర్భ జలాల పెంపు, గ్రామ ప్రజల ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆజాదీకి అమృత్ సరస్సుల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇదే తరహాలో ఇప్పటికే పాలసాని పల్లి గ్రామంలో ఒక అమృత సరస్సు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. తాజాగా అమృత్ చెరువు ఏర్పాటు కనీసంగా 25 సెంట్లు తగ్గకుండా దాతల నుంచి సొంత భూములుగానీ, ప్రభుత్వ భూమి కానీ అందుబాటులో ఉండవలసి ఉందన్నారు. దీనికి కొంతవరకు ప్రోత్సాహం లభించవలసి. ఉందన్నారు.

## బాలల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాలు : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 21నుండి 24 వరకు,27 నుండి 30తేది వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం గం.5 ల వరకు నిర్వహించబడు నని కావున పట్టణ ప్రజలు తమ ఆధార్ కార్డుల యందు తప్పులను సరి చేసుకొనట, బాల ఆధార్ పొందుట, క్రొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయించు కోవాలిసిందిగా కమిషనర్ కోరారు.పట్టణ పరిధిలో గల అన్ని కాలేజీలు, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్ల నందు పని చేయుచున్న ఉపాధ్యాయులు తమ విద్యా సంస్థల యందు చదువు కొనుచున్న విద్యార్థులం దరిచే ఆధార్ కార్డును నమోదు చేయించుకొనుటకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## 25న పాలకొల్లులో ఉద్యోగ దిక్సూచిని సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** పాలకొల్లులో ఏర్పాటు చేస్తున్న ఉద్యోగ దిక్సూచి కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఈ నెల 25న పాలకొల్లు బి ఆర్ ఆర్ అండ్ జి కె ఆర్ చాంబర్స్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ దిక్సూచి (మెగా జాబ్ మేళా) పోస్టర్‌ను కలెక్టర్ సి.నాగ రాణి సోమవారం పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జాబ్ మేళాలో 20 కంపెనీలు సుమారు 610 పోస్టుల భర్తీకి ఉద్యోగ దిక్సూచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు నివృత్తికి 9502024665, 9441841622, 7014896277 నెంబర్స్ నందు సంప్రదించాలని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, పిడి డిఆర్డిఏ ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్, జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారి దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె సి హెచ్ అప్పారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, ఆంజనేయులు, కిషోర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తున్న భీమవరం ఢిల్లీ పబ్లిక్ స్కూల్

**– చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి, జేసికి ఫిర్యాదు**



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తోందని మీడియాలో ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి సోమవారం భీమవరంలోని కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిసి సంబంధిత విషయంపై అధికారిక ఫిర్యాదు చేశారు. భీమవరంలోని ఈ స్కూల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనే పేరును దుర్వినియోగం చేస్తూ, విద్యార్థులను,తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తోంది అని ఇది నిజానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్థాయికి చెందినది కాదు. ఇది కేవలం ఢిల్లీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాత్రమే. "పేరును వాడుకుంటూ ప్రామాణికతను అబద్ధంగా ప్రచారం చేస్తోంది," అని అన్నారు. ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని ఆయన అభ్యర్థించారు. తప్పుదోవ పట్టించే విధంగా స్కూల్ నిర్వహణ కొనసాగుతున్నట్లు ఆరోపణల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పిల్లలకు తల్లి తండ్రులు పడ్డ కష్టం తెలిసేలా పెంచండి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** 1956 సంవత్సరంలో యు.పి. పాఠశాల స్థాయి నుండి ఉన్నత పాఠశాలగా మార్పు చెందిన సఖినేటిపల్లి మండలం కేశవ దాసు పాలెం యెనుముల నరసింహమూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆ పాఠశాల మైదానం లో వేదిక వేసి, వైభవంగా నిర్వహించారు అని మార్టేరు గ్రామానికి ఉంటున్న పూర్వపు విద్యార్థి ఉండపల్లి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో 28 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థినీ విద్యార్థులు అందరూ అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆట, పాటలతో, నవ్వులు... కేరింతలతో గడిపారు.

తమకు చదువుతో పాటు సంస్కారం నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు అందిరినీ సభకు తీసుకుని వచ్చి, వారిని సన్మానించి, ఆశీస్సులు అందుకున్నారు. ఈ కలయికకు గుర్తుగా మెమేంటోలు అందరికి అందించారు. కార్యక్రమంలో భాగంగా తమతో చదువుకున్న ఇద్దరు మిత్రులు గతించిన విషయం తెలుసుకుని వారికి నివాళులు వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయుల హితవు పలికారు,నేడు చాలామంది తల్లి దండ్రులు పిల్లలకు అడిగింది కొనిచ్చి, చెడ గొడుతున్నారని, అలా కాకుండా తాము పడ్డ కష్టం పిల్లలు తెలుసుకొనేలా పెంచాలని అన్నారు,పిల్లలు, పెద్దలు సెల్ ఫోన్లకు బానిసలుగా మారవద్దని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు ప్రేమగా హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో అప్పటి మాస్టర్లు కుడిపూడి సత్యనారాయణ,షేక్ అబ్దుల్ మునీర్,నయనాల శ్రీనివాసరావు,షేక్ రజియా భాను, చింత సంజీవరావు,నల్లి గోపిరాజు,ప్రేమ్ కుమార్,ప్రస్తుత హెడ్మాస్టర్ చంద్ర శేఖర్,పాఠశాల స్థల దాత పైడిపర్తి నారాయణ కుమార్,పూర్వపు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంగిడిగూడెం డి-ఫారం భూమి లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**- ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**




**ఏలూరు,మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం డి ఫారం భూమి లబ్ధిదారులకు న్యాయం చేయాలని, వారి పేరున భూమి ఆన్ లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. మా పట్టాలు మాకు ఇప్పించాలని, మా భూములు ఆన్ లైన్ చేయాలంటూ పేద రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడారు. 2005లో పేదలకు డి ఫారం పట్టా భూములు 25 సెంట్లు చొప్పున పంపిణీ చేశారని గుర్తు చేశారు. అయితే ఆ భూములు ఆన్ లైన్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయక పోవడంతో వ్యవసాయ పెట్టుబడి సాయం, పంట రుణాలు, ఇతర వ్యవసాయ ప్రభుత్వ పథకాలు వీరికి అందడం లేదన్నారు.ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.సుభాష్ చంద్రబోస్, మానుకొండ వీర్రాజు, వి.కొండమ్మ, డి.లక్ష్మి,ఎల్.కనకమ్మ, బి.కుమారి డి.ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు : ఆర్డీవో దాసి రాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించవద్దని, వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆర్డీవో దాసిరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తుందని, అధికారులపై నమ్మకంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుండి వస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిష్కరించాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై లోతైన దర్యాప్తు చేసి లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రొయ్యలు, చేపలను కలిపిచేసే పాలికల్చర్ నిరోధానికి చర్యలు

**- అధికారులకు జేసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**

**భీమవరం,మేజర్ న్యూస్:** సోమవారం కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆక్వాకల్చర్ లో యాంటీబయాటిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి యాంటిబయటిక్స్ నిరోధానికి చేపట్టవలసిన చర్యలపై సభ్యులతో సమీక్షించారు. ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల అమ్మకాల దుకాణాలలో కమిటీ సభ్యులైన అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్, డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి, ఎంపెడ, రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రొయ్యలు, చేపలు కలిపి చేసే పాలి కల్చర్ ను పూర్తిగా నిలుపుదల చేసేలా చర్యలను చేపట్టాలన్నారు. రొయ్యలు సాగు చేపల సాగు చేసే రైతులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు యాంటీబయోటిక్ మందులు వలన కలిగే నష్టాలపై ఈ వారంలో అవగాహన సదస్సులను నిర్వహించాలని ఆదేశించారు. ఆక్వా రైతులు ఆక్వా డీలర్లు , సంబంధిత వారు అందరూ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఫిష్



ఆక్వా కల్చర్ అథారిటీ యందు లైసెన్సులు తప్పనిసరిగా పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్ వివిఎస్ ప్రసాద్,ఎంపెడ డిప్యూటీ డైరెక్టర్ డా.మనోజ్, జిల్లా ఫుడ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ అన్నపురెడ్డి సుందర రామిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్లు భీమవరం ఆలీ, మల్లికార్జున రావు, ఎఫ్ డి ఓలు పోలీస్, రెవిన్యూ, శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన చెరువును పరిశీలించిన రాష్ట్ర అధికారుల బృందం



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లి లోని ఊర చెరువును ప్రపంచ బ్యాంకు నిధులతో చేసిన అభివృద్ధిని రాష్ట్రస్థాయి అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. 2019 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఏపీఐఐఏటీపీ పథకంలో ఈ చెరువుఅభివృద్ధి చేశారు. చెరువు అభివృద్ధి క్రింద తూములు పునర్నిర్మాణం, చెరువుగట్టు బలోపేతం కట్ట రివిట్మెంట్ తదితర అభివృద్ధి పనులు ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పనుల నాణ్యతను పరిశీలించేందుకు ఈనెల 24వ తేదీన ప్రపంచ బ్యాంకు అధికారుల బృందం రానున్న దృష్ట్యా స్టేట్ రాష్ట్ర బృందం పరిశీలనకు వచ్చినట్లు సహాయ సంస్థ సేవా సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారులు గట్టు వల్ల ఉపయోగాలు,ఆయకట్టు రైతులకు కలిగిన ప్రయోజనాలు, భూగర్భ జలాల పెరుగుదల తదితర ప్రయోజనాలు గురించి స్థానిక రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రేవతి (విజయవాడ), గ్రౌండ్ వాటర్.జెడి శాస్త్రి, డీఈ. వరప్రసాద్, హార్టికల్చర్ అధికారి.సుబ్బారావు,సీబీ ఎక్స్పర్ట్. శశికిరణ్, రైతులు చిర్రి రాముడు, ఉలవల వెంకటేశ్వరరావు, బుద్ధుల లక్ష్మణరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.


## ఏలూరులో మరో రైతు బజార్ ఏర్పాటుకు ఎమ్మెల్యే బడేటి పరిశీలన



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన రైతుబజార్ నిర్మాణానికి ఆలోచన చేస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారమార్గాలు చూపుతూ,అభివృద్ధికి పటిష్ట బాటలు వేస్తూ వస్తున్నారు ఎమ్మెల్యే బడేటి చంటి. ఇదేక్రమంలో ఇటీవల ఏలూరు ట్రాఫిక్ సిఐ ఎస్. లక్ష్మణరావుతో సమావేశమైన ఆయన ఏలూరు పత్తేబాద రైతుబజార్ వద్ద నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. సోమవారం పత్తేబాదలోని శ్రీ పొట్టి శ్రీరాములు రైతుబజార్‌ను ఎమ్మెల్యే బడేటి చంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ లోపల వ్యాపారాలకు కేటాయించిన స్థలాలకు మించి కొనుగోలుదారులు నడిచే మార్గంలో సైతం వ్యాపారాలు సాగిస్తూ ఉండడంతో వారికి పలు సూచనలు చేశారు. నిర్దేశిత ప్రాంతాల్లోనే వ్యాపారులు తమ వ్యాపారాలను సాగించాలని సూచించారు. మార్కెట్‌లోని ప్రతిషాపుకు వెళ్ళిన ఎమ్మెల్యే వారిని మరింత అప్రమత్తం చేశారు. మార్కెట్‌లో నిరుపయోగంగా, ఖాళీగా ఉన్న షెడ్డులను పరిశీలించిన ఆయన,అక్కడ కూడా వ్యాపారులకు షాపులు కేటాయించాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక శ్రీరామ్ నగర్ ప్రాంతంలో నూతన రైతుబజార్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను అంచనా వేయడంతో పాటూ, స్థలాన్ని కూడా పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను కూడా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ అధికారి వి. మహేంద్రనాథ్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు టిడిపి నాయకులు చల్ల సత్య వరప్రసాద్, బెల్లపుకొండ కిషోర్, గూడవల్లి శ్రీనివాస్, నాయుడు సోము, చేకూరి గణేష్, కడియాల విజయలక్ష్మి, బొద్దాని శ్రీనివాస్, రాజబాబు,రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలు కేంద్రం అమలు చేయాలి





**– సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయానికి రాయబారం**

**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్రం మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గత 56 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాపిత పిలుపు మేరకు సోమవారం ఏలూరు,శాంతి నగర్‌లోని ఏలూరు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం కు రాయభార కార్యక్రమం నిర్వహించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని, కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ (అన్నే భవనం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, బి కే యం యు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.గౌస్ మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌గత 56 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఫిబ్రవరి 15న చర్చలు జరుపుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సమంజసంగా లేదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ కు వినతి పత్రాన్ని ఎంపీ కార్యాలయ అధికారి కుమార స్వామి ద్వారా అందజేశారు. కార్యక్రమంలో వివిధ రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, కట్టా భాస్కరరావు, కొమ్మన సాంబశివరావు, పొటేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర రావు, బళ్ళ కనక దుర్గారావు, అరిగెల యోహాన్, దారం యోహాను రాజు, మానుకొండ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పేదవాడికి కొండంత భరోసా

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**పెదవేగి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సత్వరమే వాటిని అర్థం పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అనారోగ్య కారణాలవల్ల బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన దాదాపు పది లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న బాధిత కుటుంబాలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అవలంబించాల్సి న కార్యాచరణ పై నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

# డయాబెటిస్ పై అవగాహన లేకపోతే ప్రమాదమే





**– షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభించిన కలెక్టర్, మండలి చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యేలు**

**భీమవరం,మేజర్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్ కేసులు పెరిగిపోతున్నాయని, ఈ వ్యాధి గురించి అవగాహన లేక ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఈ వ్యాధి వస్తుందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం డిఎన్నార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యూకే – ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్, కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరంను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), పత్సమట్ల ధర్మరాజు, తెలంగాణ ఎమ్మెల్యే రమణరెడ్డి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, లండన్ వైద్యులు కే వేణు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇటువంటి ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరంను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రపంచంలో ఉన్న సగం జనాభా ఈ చక్కెర వ్యాధితో బాధపడుతున్న పరిస్థితి అని, శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగినా తగ్గినా అది ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. శ్యామలాదేవి మాట్లాడుతూ లండన్ డాక్టర్ లతోపాటు 30 మంది స్పెషలిస్ట్ వైద్యులచే సుమారు 2 వేల మంది వైద్య పరీక్షలను నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, డిఎన్నార్ కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు, టీడీపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, డాక్టర్ పిఆర్కే వర్మ, అల్లూరి సాయి దుర్గారాజు, పేరిచర్ల సుభాష్, గోకరాజు పాండు రంగరాజు, జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఉండి వాసు, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు, పట్టణ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు చల్లా రాము, చెనమల్ల చంద్రశేఖర్, పొత్తూరి బాపిరాజు, నాగేశ్వరరావు, ఎన్టిఆర్, బాలకృష్ణ ఫ్యాన్స్ చౌదరి, చెరుకువాడ రంగసాయి, గోకరాజు రామరాజు, డిటీడీసి బాబు, కృష్ణంరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సంద్వినియోగం చేసుకోవాలి : డా. క్రాంతికుమార్



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ వైద్యులు యు క్రాంతి కుమార్ అన్నారు. ముదినేపల్లిలో పశువైద్య శిభిరానికి రైతులు తరలివ చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనుగుణంగా పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వైద్య శిబిరాలు 21న గురజ,22న పెనుమల్లి,23న సంకర్షణపురం,24న పెయ్యేరు, 25న పేరూరు, 26న కోమర్రు,27న కాకరవాడ, 28న పెదపాలపర్రు, 29న కోడూరు, 30న చిన్నపాలపర్రు, 31న సింగరాయపాలెం గ్రామాలల్లో ఈ పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రీసర్వే ఫైలెట్ గ్రామంగా పొదలాడ : తహసీల్దార్ సుందర్రాజు





**ఇరగవరం,మేజర్ న్యూస్:** మండలంలోని పొదలాడలో రెవిన్యూ రీసర్వే ఫైలెట్‌గా సర్వే ప్రారంభించినట్లు మండల తహసీల్దార్.బి.సుందర్రాజు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ నెల 20తేదీనుండి ప్రారంభించినట్లు చెప్పారు. రిసర్వే ప్రాజెక్టుకు ఎంపికైన అన్ని గ్రామంల్లో నియమిత షెడ్యూల్ ప్రకారం సర్వేలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ వి. పోతురాజు, టీ డి పి మండలాద్యక్షులు గోపిశెట్టి శ్రీరామక్రిష్ణ, సర్పంచ్ పెచ్చేటి చంద్రస్వామి,టీడిపి నాయకులు పాల దనసంపదరావు, మండల సర్వేయర్ నున్న ప్రియాంక,వి ఆర్ ఓ లు శాంతకుమారి, భవాని,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎస్వికెపిలో బాల వ్యాకరణావధానం



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మినిమించిలిపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ముక్కే హారికచే బాల వ్యాకరణం మూల సూత్రాల ధారణా కార్యక్రమం బాల వ్యాకరణావధానాన్ని మంగళవారం కళాశాలలోని ఎసి సెమినార్ హాల్లో నిర్వహించనున్నట్లు ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మూర్తి (బాబ్జి) చే ప్రారంభమవుతుందని , ఆత్మీయ అతిధులుగా తాడి నాగిరెడ్డి,డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, ఉద్దగిరి లవ కుమార్, గౌరవ పర్యవేక్షకులుగా కడిమెళ్ళ వరప్రసాద్ సహస్రావధాని, పరవస్తు ఫణిశయన సూరి, ముఖ్యఅతిథిగా డాక్టర్ కెవిఎన్.డి వరప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ వత్సవాయి వెంకట్రాజు ,డాక్టర్ చల్లా మల్లికార్జున శర్మ,వివిధ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు, కవులు,రచయితలు తదితరులు హాజరవుతున్నట్లు వివరించారు. బాల వ్యాకరణం గ్రంథం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి దారణా కార్యక్రమం నిర్వహించలేదు. ఈ విషయమై ఇదే తొలి కార్యక్రమం అని, తొలిసారిగా హారిక చేస్తున్నదని ,తమ కళాశాల ఈ కార్యక్రమానికి తొలి వేదిక కావడం ఆనందదాయకమని, ఇది రికార్డు స్థాయి కార్యక్రమం అని ప్రిన్సిపాల్ అప్పారావు అన్నారు.

